# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 30-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:59 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చిన్నారి ప్రాణం తీసిన పల్లీ గింజ,,

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లష్కర్‌గూడ నివాసితులైన బండారి మహేశ్వరి, శ్యామ్‌సుందర్ దంపతుల ఏకైక కుమార్తె తన్విక (4). ఆ చిన్నారి ఆదివారం ఇంట్లో వేయించిన పల్లీలు తింటుండగా, ప్రమాదవశాత్తు ఓ పల్లిగింజ గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన్విక తల్లిదండ్రులకు చెప్పింది.

## నేడు టెన్త్ తరగతి రిజల్ట్స్



- మధ్యాహ్నం 1 గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల
- ఈసారి మార్కుల మెమోలో గ్రేడ్‌లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు
- కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు

హైదరాబాద్,ఏప్రిల్29,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు రేపు (బుధవారం) విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు.

మిగతా 10వ పేజిలో..


10

## ప్రధానమంత్రి మోదీకి రాహుల్ గాంధీ లేఖ

- పార్లమెంట్ ప్రత్యేక సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని కోరిన రాహుల్
- దాడి బాధితులకు నివాళి, భవిష్యత్ చర్యలపై చర్చకు పిలుపు
- ఉగ్రవాదంపై దేశం ఐక్యత చాటాలని లేఖలో విజ్ఞప్తి

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంయుక్తంగా ఈ లేఖను పంపారు.



# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

## పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందే

- పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ ఉన్నతస్థాయి భేటీ
- రక్షణ మంత్రి, సీడీఎస్, ఎన్ఎస్ఏ, త్రివిధ దళాధిపతులు హాజరు
- దేశ అంతర్గత, సరిహద్దు భద్రతపై లోతైన చర్చ
- ఉగ్రవాద నిర్మూలనకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటన
- దాడికి గట్టి బదులిస్తామని ప్రధాని స్పష్టీకరణ

**హైదరాబాద్,ఏప్రిల్29,(నిజం చెపుతాం)** పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన నేపథ్యంలో, భద్రతా పరిస్థితులపై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.సుమారు గంటన్నర పాటు సాగిన ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు, ఇతర కీలక భద్రతా అధికారులు హాజరయ్యారు. ప్రధాని నివాసం ఈ అత్యున్నత స్థాయి చర్చలకు వేదికైంది.ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది.

మిగతా 10వ పేజిలో..

## ప్రధాని మోదీని కలిసిన ఆర్ఎస్ఎస్ చీఫ్

### హల్గాం ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో భగవత్ వ్యాఖ్య

- పహల్గాం ఉగ్రదాడిపై ఉన్నతస్థాయి సమీక్ష తర్వాత ఆర్ఎస్ఎస్ చీఫ్‌తో ప్రధాని భేటీ
- మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని ప్రధాని నివాసానికి వచ్చిన మోహన్ భగవత్



న్యూఢిల్లీ,ఏప్రిల్29,(నిజం చెపుతాం) జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఘోర ఉగ్రదాడిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన కొద్దిసేపటికే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌తో సమావేశమయ్యారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని ప్రధాని అధికారిక నివాసం 7, లోక్ కళ్యాణ్ మార్గ్‌లో వీరి భేటీ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఆర్ఎస్ఎస్ కీలక సమావేశాల్లో పాల్గొనేందుకు మోహన్ భగవత్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధానితో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఈ భేటీ జరిగింది. గత వారం ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ మైదానంలోకి చొరబడిన పాకిస్థాన్ ఆధారిత లష్కరే తోయిబాకు చెందిన ఐదారుగురు ఉగ్రవాదులు పర్యాటకులపై లక్ష్యంగా దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్న విషయం తెలిసిందే.కాగా, పహల్గాం మారణహోమానికి బాధ్యులైన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్ భగవత్ గత వారం ఓ బహిరంగ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. "మేము బలమైన ప్రతిస్పందనను ఆశిస్తున్నాము. మతం అడిగి మరీ ప్రజలను చంపారు.

## ప్రతి భారతీయుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలి

- పహల్గామ్ ఉగ్రదాడిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర స్పందన
- సంగారెడ్డి జిల్లా కార్యక్రమంలో ఘటనను ఖండించిన మంత్రి
- పనికిమాలిన దేశాలు చేసే చర్యలకు సమాధానం చెప్పాలి
- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

ఏప్రిల్29,(నిజం చెపుతాం) జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ దాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల హేయమైన చర్యలకు తగిన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.


10



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 70 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 7 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 2 శాతానికి పైగా పెరిగిన రిలయన్స్, టెక్ మహీంద్రా

హైదరాబాద్,ఏప్రిల్29,(నిజం చెపుతాం) దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు ఊగిసలాట ధోరణిని ప్రదర్శించాయి. కొనుగోళ్లకు ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తిని చూపించలేదు. రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి బ్లూ చిప్ కంపెనీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 70 పాయింట్ల లాభంతో 80,288 వద్ద ముగిసింది. నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,335 వద్ద స్థిరపడింది.

## మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు

- మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హొటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన
- ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదు



హైదరాబాద్,ఏప్రిల్29,(నిజం చెపుతాం) ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి

10

## పెగాసస్ నివేదికపై బహిర్గతం చేయబోము

- నివేదికను బహిర్గతం చేయబోమని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య
- వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన
- జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ


10

## ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలి

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పహల్గామ్ దాడి నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు
- మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్న పవన్
- అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలన్న జనసేనాని

మంగళగిరి,ఏప్రిల్29,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రవాద ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదిక 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు. అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని జనసేనాని అన్నారు. ఈ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాలులో జనసేన పార్టీ నివాళుల కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు. ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని తెలిపారు.




ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ గుర్తుచేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు ఫ్యామిలీకి పార్టీ తరఫున రూ. 50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

# మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి అవకాశం కల్పించాలి

**- సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు గణం అంజయ్య**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్29,(నిజం చెపుతాం):మంత్రివర్గ విస్తరణలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి స్థానం కల్పించాలని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు గణం అంజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక పట్టున్న నాయకుడు 12 నియోజకవర్గాలలో 11 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి ఏనలేనిది భువనగిరి పార్లమెంటు అభ్యర్థిని ఒంటి చేత్తో గెలిపించిన వ్యక్తి ఆపద వస్తే పార్టీలకు అతీతంగా ఆదుకునే వ్యక్తి తన సొంత డబ్బులతో మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.అలాంటి వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తాడు.తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా నియోజకవర్గం వెనుకబడి ఉంది అంటే అది మునుగోడు నియోజకవర్గం మా నియోజకవర్గ శాసనసభ్యునికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే మునుగోడు నియోజకవర్గం,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని గణం అంజయ్య అధిష్టానాన్ని కోరారు.

# లోప పోషణకు గురవుతున్న చిన్నారులను గుర్తించిన ఐసిడిఎస్ సిబ్బంది....

**- చిన్నారులు వయసుకు తగ్గ ఎత్తు, వయసుకు తగ్గ బరువు ఉండాలి**
**- సెక్టార్ సూపర్వైజర్ మాదిరెడ్డి రేణుక రెడ్డిలి**



డిండి ,ఏప్రిల్ 29, నిజంచెపుతాం:దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని, డిండి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులను గడ్డమీద తండా అంగన్వాడి కేంద్రంలో మరియు గోనకోల్ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ మాదిరెడ్డి రేణుక రెడ్డి మరియు ఇతర సూపర్ వైజర్ చిట్టెమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ , సత్యవాణి, చంద్రకళ , పద్మ , భవాని, మణెమ్మ , లావణ్య , చంద్రకళ, సంధ్య తదితరులు కలిసి ప్రతి ఒక్క చిన్నారులను వయసుకు తగ్గ ఎత్తు, వయసుకు తగ్గ బరువు , మరియు జబ్బ చుట్టుకొలతలు చూసి లోప పోషణకు గురవుతున్న చిన్నారులను గుర్తించడం జరిగినది. వీరికి తగిన వైద్య సేవలు అందించి ఫీడింగ్ బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుంది. అతి తీవ్ర లోప పోషణకు గురి అయిన వారిని జిల్లాలోని ఎన్ ఆర్ సి కి పంపించి , వారికి మెరుగైన ఆరోగ్య సేవ లు అందించడం జరుగుతుందని తల్లులకు వివరించారు.

# ఆలేరు సివిల్ సప్లై గోదాముల ఏఐటిసి పోస్టర్ ఆవిష్కరణ




ఆలేరు ఏప్రిల్ 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సివిల్ సప్లై గోదాముల ఏఐటిసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొని పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాడ వాడను మే డేను జయప్రదం కావాలని,ఆనాడు అమెరికా,శ్రీకాకుళం నగరంలో కార్మికుల కష్టాలు పెంచుకొని వందల వేల మంది కార్మికులు ఇట్టి సామ్రాజ్య దేశం పాలకుల చేతిలో హతమైన పరిస్థితి ఉందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధ్యక్షుడు పల్లె శీను,కొరుటూరు శీను,పల్లె వెంకటయ్య,నందకుమార్,ఉప్పలయ్య,చంద్రయ్య,వెంకటేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వనూతన కార్డ్ పంపిని కార్యక్రమం



నకిరేకల్ ఏప్రిల్ 29( నిజం చెపుతాం )తెలుగుదేశం పార్టీ 2024-2026 రెండు సంవత్సరాల క్రీయాశిల సబ్యత్వాల కార్డ్స్ పంపిని కార్యక్రమం నకిరేకల్ లోని ఫ్రేస్ క్లబ్ యందు జరిగినది , ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి (మాజి)యాతాకుల అంజయ్య గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డ్స్ అతిముఖ్యమైనవి ప్రమాద భీమా అయిదు లక్షల వరకు కలదు తగు జాగ్రతగా దాచుకోవాలని వారన్నారు, అదేవిధంగా అన్ని మండలాల్లో గ్రామకమిటీలను మండల కమిటీలను అనుబంద కమిటీలను అతిత్వరలో ఎన్నుకోవాలని సమావేశాలు ఏర్పాటు చేసుకొని ,అన్ని కమిటీల యందు తప్పనిసరిగ్గా %వాఎ,ఎఎ,ర్, ఎఅఅశీతీఫ్ఎ% లకు ప్రాదాన్యత ఉ ండేటట్లు వేసుకోవాలని త్వరలో అన్ని మండలాలు మనపరిశీలకుని తో కలిసి తిరిగి కమిటీలన్నిపూర్తిచేస్తామని ఇందుకు అందరు ఏకగ్రీవంగా సహకరించారని వారన్నారు ఇంకా ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ నూకల శ్రీదర్ రెడ్డి గారు ,అదికార ప్రతినిధి మాజి శ్రీ నక్కా రాంభనేష్ ముదిరాజ్ గారు,మాజి కార్యదర్శి శ్రీ లింగాల యాదయ్య గారు, రాష్ట్ర యస్సీ సేల్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ గద్దపాటి వెంకటేశ్వర్లు గారు,బిసి సెల్ రాష్ట్ర మాజి కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ దొమ్మాటి సైదులు గారు,నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ బందారపు శివరాంప్రసాద్ గారు, నకిరేకల్ పట్టణ మాజి అద్యక్షులు శ్రీ పసుపు లేటి క్రుష్ణా రెడ్డి గారు, నకిరేకల్ మండల పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ నకిరేకంటి సతీష్ కుమార్ గారు, నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ చింతా రాజుగారు, నకిరేకల్ పట్టణ మాజి కార్యదర్శి శ్రీ యస్ కే లతీఫ్ గారు,చెర్వున్నారం గ్రామ విద్య కమిటీ చైర్మన్ శ్రీ గాజులు బిక్షం గారు సీనియర్ నాయకుడు శ్రీ చెందే సైదులు గారు, సంగిశెట్టి తిరుమలేష్ గారు,తదితరులు పాల్గొన్నారుం

# మే 2వ తేదీ నుండి ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



ఆలేరు ఏప్రిల్ 29 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆలేరు మండలం షారాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతిరాజ్,వ్యాయామ ఉ పాధ్యాయులు గడసంతల మధుసూదన్ తెలిపారు.మే 2వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు వాలీబాల్ క్రీడలో బాలబాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.అండర్ 16 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ క్రీడా శిబిరం ఉంటుందని అన్నారు.ఇట్టి శిక్షణా శిబిరం మే 2న సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించబడుననీ అన్నారు.శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేయబడునని అలాగే ఇట్టి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా ,రాష్ట్ర,జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని కోరారు.

# బాల్య వివాహాల నివారణ స్కోప్ సంస్థ లక్ష్యం

**- ప్రాజెక్ట్ కోఆర్డినేటర్- వేల్పుల సోమ నరసయ్య**







చౌటుప్పల్,ఏప్రిల్ 29(నిజం చెపుతాం): అక్షయ తృతీయ సందర్భంగా బాల్యవివాహాల నివారణకు తెలంగాణలోని మత పెద్దలు,మత విశ్వాస నాయకులు,స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) భాగస్వామ్యంతెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో బాల్యవివాహాల నివారణ కోసం వివిధ మతాలకు చెందిన మత పెద్దలు,మత విశ్వాస నాయకులు, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)కలిసి అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. రాబోయే పెళ్లిళ్ల కాలంలో ముఖ్యంగా అక్షయ తృతీయ రోజున,ఒక్క బాల్యవివాహం కూడా జరగకుండా చూడడం ఈ ప్రచార లక్ష్యం.ఈ సందర్భంగా మత పెద్దలు,మత విశ్వాస నాయకులు,స్కోప్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాల్యవివాహం ఒక తీవ్రమైన నేరం.ఇందులో పాలుపంచుకునే వారెవరైన వివాహాన్ని నిర్వహించే వారు గానీ,సహకారం చేసే వారు గానీ చట్టపరంగా శిక్షార్హులవుతారు. జైలు శిక్షలు కూడా విధించబడవచ్చుఈసారి అక్షయ తృతీయను బాల్యవివాహాల్లేని పండుగగా మార్చేందుకు విశ్వాస నాయకుల ప్రబలమైన మద్దతు కీలకంగా నిలవనుంది.ఇది పిల్లల హక్కులను పరిరక్షించే దిశగా సమాజం చూపుతున్న సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తుంది.స్కోప్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్(జె ఆర్ సి) ఆధ్వర్యంలో నడుపబడుతున్న చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా (సిఎంఎఫ్ఐ) అనే దేశవ్యాప్త ఉ ద్యమంలో భాగంగా పనిచేస్తోంది.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఏలియన్స్ అనేది 250 ఎన్ జి ఓ సంస్థల నెట్వర్క్ కాగా,దేశవ్యాప్తంగా 416 జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తోంది.అక్షయ తృతీయ పండుగ కొనసాగుతున్న పెళ్లిళ్ల కాలం సందర్భంగా బాల్యవివాహాలను అరికట్టేందుకు చేపట్టిన కీలక ఉద్యమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలలోని వివిధ మతాల పెద్దలతో, మత విశ్వాస నాయకులు,స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్(స్కోప్) భాగస్వామ్యంలో నడుస్తున్న బాల్యవివాహ రహిత భారతం చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా (సిఎంఎఫ్ఐ) ప్రచారానికి మద్దతుగా ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేల్పుల సోమనర్సయ్య,చైల్డ్ లైన్ నుండి మహిపాల్ మరియు డిపిఓ, స్కోప్ సోషల్ మొబిలైజర్ బి.నరసింహరాజు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

**- రైతులుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలి- తహసీల్దార్ అంబటి ఆంజనేయులు**



డిండి ఏప్రిల్ 29, నిజంచెపుతాం :డిండి మండల చెరుకుపల్లి గ్రామము నందలి పి.ఎ.సి.యస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు తనిఖీ చేసి తగు సూచనలు చేసిన తహసీల్దార్ ఆంజనేయులు తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రైతన్నల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం కోసం,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అందించడం చాలా సంతోషకరమైన విషయమని ఇందులో భాగంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో కూడా రైతులు ఇబ్బంబంది పడకుండా వారికి సలహా సూచనలు ఇస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగాకుండా చూడాలని పి.ఎ.సి.యస్ సిబ్బందికి సూచించారు. రైతులుతమ దాన్యములో తాలు, రాళ్ళు, పేడ,రంగు మారిన దాన్యము లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.

# భూబారతి చట్టం రైతులకు చుట్టం...

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.**



తుర్కపల్లి, ఏప్రిల్ 29(నిజం చెపుతాం) :భూబారతి చట్టం రైతులకు చుట్టం అని,రైతుల సంక్షేమాభివృద్ధి కోరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ బారతి చట్టం తీసుకువచ్చిందాని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా భూబారతి ప్రజల్లో అవగావాన కల్పిస్తునామన్నారు.మండల కేంద్రం లోని పిఎసీఎస్ కార్యలయం ఆవరణలో మంగళవారం భూచారతి చట్టం పై అవగాహనా సదస్సు ను భువనగిరి యంపి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతురావు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, ప్రభుత్వ అధికార్డులతో కలసి నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి,అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూచారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు కొత్త చట్టంలోని ప్రయోజనాలు వివరించి సందేహాలను నివృత్తి చేశారు. భూవివాదాల సమస్యల పరిష్కడానికి భూచారతి చట్టం ఎంతగానో దోవాదపడుతుందని ఆయన అన్నారు.భువనగిరి యం.పి. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గందమల్ల ప్రాజెక్టులలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరగుతుందానిన్నారు. ప్రజా పాలనలో ప్రజల కోసమే ప్రభుత్వం పనిచేస్తుందానిన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రికార్డులలో తప్పలు సవరణకు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,మ్యుటేషన్, పట్టాదారుల పాసు -పుస్తకాలు అప్పీల్ వ్యవస్థ, పెండింగ్ సాదా బైనామా, దరఖాస్తులకు దరణి చట్టంలో పరిష్కారం కాని సమస్యలు భూబారతి చట్టంలో పరిష్కరం అవుతాయన్నారు.కొత్త చట్టం పై రైతులకు అవగావాణ కల్పించేందుకు పది రోజులగా సదస్సులను ఏర్పాటు చేసి భూబారతి చట్టంపై రైతులకు అనుమానాలను తీరుస్తున్నామన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే కాకుండ వారికి భూదార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మదుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్యా నాయక్, యంపిడిఓ ఝున్నిలక్ష్మి బాయి, పిహెచ్సి, డాక్టర్ రుబిరాలారెడ్డి, ఏసిపి రమేష్ కుమార్, డిప్యూటి తహసిల్దార్ కల్పన, దనావత్ శంకర్ నాయర్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు వంట పాత్రల పంపిణీ





చౌటుప్పల్,ఏప్రిల్ 29(నిజం చెపుతాం): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని పి.బి గార్డెన్ లో చౌటుప్పల్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ చైర్మన్ ఢిల్లీ శేఖర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఆశ వర్కర్ల సోదరీమణులకు డిష్ బాక్సులు(వంట పాత్రలు)చౌటుప్పల్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు, చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యాధికారి డా: కాటంరాజు హాజరై ఆశా కార్యకర్తలు రెడ్ క్రాస్ సొసైటీ గురించి విషదీకరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సేవా కార్యక్రమంగా రెడ్ క్రాస్ సొసైటీ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో రెడ్ క్రాస్ మెంబర్ గా సేవ చేయడం గర్వకారణంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఆశా కార్యకర్తలు 20 మందికి వంట పాత్రల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మెంబర్ మంచికంటి రమేష్ గుప్తా,వైస్ చైర్మన్ దాసోజు బిక్షమాచారి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, కోశాధికారి తూర్పునూరి మల్లేష్ గౌడ్,చౌటుప్పల్ రెడ్ క్రాస్ సభ్యులు సుక్క సుదర్శన్,చిరందాసు మహేష్,చిరందాసు వెంకన్న,కైరంకొండ వెంకట నర్సయ్య మరియు స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. ప్రతాపరెడ్డి, సుభాష్,ఆశా కార్యకర్తలు పద్మశ్రీ,కవిత, విద్యలక్ష్మి,మాదవి,శ్యామల,అరుణ, లావణ్య,మంగ,శ్రీలత,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన వెళ్ళి శ్రీలక్ష్మి గణపతి స్వామి వారిని దర్శించుకొని,మొక్కుచెల్లించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు





నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 29 తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం:అనపర్తి శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి,డాక్టర్ నల్లమిల్లి సనాతని మరియు కుటుంబసభ్యులు మంగళవారం ఉదయం రామవరం నుండి కాలినడకన బయలుదేరి రామవరం,రాయవరం, కొమరిపాలెం,తొస్సిపూడి,పందలపాక, ఊలపల్లి, బిక్కవోలు గ్రామాల మీదుగా దాదాపుగా 25 కిలోమీటర్లు కాలి నడకన మొక్కవోని దీక్షతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీగణపతి ఆలయానికి చేరుకుని శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారిని దర్శించుకొని,మొక్కును చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ నాయకులు,బిక్కవోలు గ్రామ ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో 63 సంవత్సరాల వృద్ధురాలికి ఆపరేషన్ సక్సెస

### - యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వైద్య అధికారి డాక్టర్ కె.ఎస్.కిరణ్







యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29(నిజం చెపుతాం)యదాద్రి భువనగిరి జిల్లా హొటల్ సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం యశోద సికింద్రాబాద్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్ కిరణ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ...భువనగిరి మండల వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ(63)అనే మహిళకు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ...మార్చి 9వ తారీఖు 2025న ఉదయం 9గంటల నుండి దాదాపు మూడు గంటల పాటు ఆమెకు నాలుగు చేతులు,కాళ్ళు అచేతనంగా స్పందించి కుండా అయిపోయి మూత్ర నాల పాలు ఆరోగ్య సమస్యలతో ఆమె తీవ్ర ఇబ్బందులతో యశోద హాస్పటల్ సికింద్రాబాద్ రావడం జరిగింది.ఇట్టి పరిస్థితుల్లో ఉన్న మహిళకు వెంటనే మేము ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడమ ఫ్రంటల్ ప్రాంతంలో అనూహ్యంగా 6%శ4,6ఇ%6 సెంటీమీటర్ పరిమాణంలో ఒక పెద్ద యాక్సియల్ మాస్" ఉంది. (ఎస్.ఎన్.డి, ఈ.ఎస్.బి ఏం.ఆర్) వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెనిజియోయాను సూచించారు.డాక్టర్ కిరణ్ ఎం ఎస్,ఎం హెచ్, ట్యూమర్ స్పెషలిస్ట్, యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది.మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనిందోయాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలి అని నిర్ణయించారు. దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ టెంపోరల్ క్రానియాట మీ చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిచార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉంది అని నిర్ధారణ చేశారు. అనంతరం పేషెంట్ శెట్టి ఐలమ్మ మాట్లాడుతూ... నాకు తీవ్రమైన నొప్పితో కాళ్లు చేతులు పని చేయని పరిస్థితిలో వెంటనే యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ కు మా కుటుంబ సభ్యులు తీసుకెళ్లినారు. అక్కడ వెళ్లిన వెంటనే హాస్పిటల్ డాక్టర్లు నాకు ఆరోగ్య నిత్య పలు వైద్య పరీక్షలు నిర్వహించి నా తలలో స్పెక్ట్రోస్కోపీలో క్యాన్సర్ గడ్డను గుర్తించి వెంటనే యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ డాక్టర్లు వారి సిబ్బంది కలిసి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేసి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారని ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి అసిస్టెంట్ జనరల్ మేనేజర్, సుదర్శన్ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## బీచ్‌లో కబడ్డీ పోటీలు...



### - కనీవిని ఎరగని రీతిలో బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తెలిపారు....

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఏప్రిల్ 29:-కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ లో ఏర్పాట్లను పరిశీలిస్తూ, మే 2వ తేదీ నుండి 4 వ తేదీ వరకు మూడు రోజులు పాటు బీచ్ కబడ్డి పోటీలు నిర్వహిస్తున్నామని ఇందులో 13 జిల్లాల నుండి 26 జట్లు పాల్గొనడం జరుగుతుందని అన్నారు, పురుషులు 13 టీములు అలాగే మహిళలు 13 టీములు ఈ క్రీడల్లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు, వారికి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, కాకినాడ జిల్లా టీం విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# మల్లయ్య అధైర్య పడకు అండగా ఉంటాం...

### - రాష్ట్ర కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం
### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కురువ సంఘం క్యామ మల్లేష్
### -కురుమ సంఘం ఆధ్వర్యంలోరూ. 50 వేల ఆర్థిక సాయం అందజేత





రాజపేట,ఏప్రిల్29(నిజంచెపుతాంచెపుతాం)రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బండి మల్లయ్య కు చెందిన మేకలు, గొర్రెలు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందగా, మంగళవారం బాధిత కుటుంబాన్ని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, భువనగిరి కాంటెస్ట్ ఎంపీ క్యామ మల్లేశం పరామర్శించి, కురుమ సంఘం పక్షాన బాధితుడికి అన్ని విధాలా అండగా ఉంటామని, రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో కురుమ కులస్తులకు ఎటువంటి ఆపదలో ఉన్న రాష్ట్ర కురుమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఉన్నత చదువులు చదివే పేద కురుమ విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకార అందిస్తామని, కురుమ హాస్టల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత వసతి ఉచిత భోజనం అందజేస్తున్నామని తెలిపారు. పకృతి విపత్తుల ద్వారా కూర్మ కులస్తులు అనేక విధాలుగా నష్టపోతున్నారని. ప్రభుత్వం నష్టపోయిన వారికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు జంగిటి కమలాకర్, తూముకుంట అరుణ్ కుమార్, కార్పొరేటర్ బూరగడ్డ నగేష్, రాజపేట కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్, బీసీ సంఘం నాయకుడు జూకంటి ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు గవ్వల నరసింహులు, కావిడే మహేందర్, గుంటి కృష్ణ, కాకల్లా ఉపేందర్, రేగు సిద్దులు, కాంగ్రెస్ నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారిని అభినందించిన ఇల్లపల్లి హైస్కూల్ స్టాఫ్



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ .29 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఈ విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో విజయ ఢంక మ్రోగించి రాష్ట్రంలో ఆరవ స్థానం నిలబెట్టుకోవడం విద్యాఅభిమానులందరికీ ఆనందదాయకం. ఈ విజయానికి ముఖ్య కారకులైన జిల్లా విద్యాశాఖ అధికారి కె .వాసుదేవరావు,జిల్లా ప్రధానోపాధ్యాయసంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకటరమణారావు,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి,ట్రెజరర్ తాడి రామచంద్రారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు రొంగల సూర్యనారాయణలు అభినందన సభలోపాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఈ ఓ కే.వాసుదేవరావు మాట్లాడుతూ ఈ విజయం వారితోపాటు సహకరించిన అన్ని స్థాయిలలో అధికారులు, జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం, ఉపాధ్యాయుల వల్ల సాధ్యపడిందని తెలియజేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఫీల్డ్ సిస్టెంట్లకు ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 29(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డికీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంజనీర్ ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాషామోని రాజశేఖర్ మాట్లాడుతూ...ఉపాధి హామీ లోపనిచేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతాలులేక దుర్భర జీవితం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గత 18 సంవత్సరాల నుండి పని చేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పని చేస్తున్న సిబ్బంది,న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి ప్రధాన కార్యదర్శి పరశురాములు,టెక్నికల్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షులు రమేష్,టెక్నికల్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి కే.నాగరాజు,వెంకటేష్, శ్రీనివాస్,ఇనాయితలి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సెంట్రల్ డివిజన్ మాజీ సైనిక ఉపాధ్యక్షులు



బాపట్ల (నిజం చెపుతాం)గిద్దలూరు మాజీ సైనికుల అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించటమే కాకుండా, సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వహించిన మెకనబోయిన గురు ప్రసాద్ ఈరోజు బాపట్ల లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను మర్యాదపూర్వకంగా కలిసి సెంట్రల్ డివిజన్ లో మాజీ సైనిక సంక్షేమ సంఘాలు బలోపేతానికి తీసుకోవలసిన నిర్ణయాలు మరియు మాజీ సైనికుల మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం గురించి అనుసరించవలసిన పటిష్ఠమైన విధానాలపై చర్చించారు. అనంతరం తన మిత్రులైన డోర్నాల మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త షేక్ అబ్దుల్ మజీద్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను దుశ్శాలువాతో సన్మానించారు. సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క సెంట్రల్ డివిజన్ ఉపాధ్యక్షులు గా నియమింపబడిన తరువాత మొదటిసారి బాపట్ల కు విచ్చేసిన మేకనబోయిన గురుప్రసాద్ ను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సమక్షంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతోను మరియు పూలమాలలతోనూ ఘనంగా సన్మానించిన బాపట్ల అసోసియేషన్ మాజీ సైనికులు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు %జష్ట్రజ% కృష్ణా రావు, అబ్దుల్ రజాక్, రుక్మధర రావు, పూరిబండి సాంబశివరావు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## గేద ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



నేరేడుచర్ల ఏప్రిల్ 29(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం రామగిరి వద్దమంగళవారం రాత్రి గేద ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది, ఎస్ఐ రవీందర్ వివరాల ప్రకారం దామరచర్ల సమీపంలోని యాదాద్రి పవర్ ప్లాంట్ లో డి ఇ గా పనిచేస్తున్న ధరావత్ రమేష్ 46 తన స్వంత పట్టణమైన ఖమ్మం నుండి దామరచర్లకు వస్తుండగా రామగిరి వద్ద గేదలు ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో అపోలో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# వైసీపీ సోషల్ మీడియా పార్టీ యాక్టివిస్టులకు శిక్షణా కార్యక్రమాలు....



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఏప్రిల్ 29:- వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, పార్టీ ఆలోచనలు ప్రజలకు అర్దమయ్యే రీతిలో, ప్రత్యర్ధులకు దీటుగా,గ్రామ/వార్డు స్థాయికి తీసుకొని వెళ్ళి,పార్టీ కార్యకర్తల్లో కొత్త ఊపును తీసుకొని రావడానికి కన్నబాబు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. ఒక ప్రక్క పార్టీ సోషల్ మీడియాను, మరో ప్రక్క పార్టీ అధికార ప్రతినిధుల సేవలను ఉపయోగించుకొంటున్నారు.కూటమి ప్రభుత్వం చేసే తప్పులను వైఎస్ఆర్ సిపి సోషల్ మీడియా వేదికల ద్వార ఒక ప్రక్క ఎండగడుతూనే, మరో ప్రక్క విశాఖకు చెందిన అధికార ప్రతినిధి మల్లేశ్వరి, రాష్ట్ర పార్టీ మహిళ విభాగం ఉపాదక్షురాలు జమ్మలమడక నాగమణి సోషల్ మీడియా వేదికల ద్వార కూటమి ప్రభుత్వం తప్పులను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. కూటమి ప్రభుత్వ చేస్తున్న తప్పులను, సోషల్ మీడియా ద్వార ఎప్పటికప్పుడు ఎక్కడికి అక్కడే, ఎలా ఎండకట్టడానికి కాకినాడ జిల్లాతో పాటు, ఉత్తరాంధ్ర జిల్లాల వైస్సార్సీపీ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులకు స్వయంగా విలేఖరిగా అనుభవం ఉన్న కురసాల కన్నబాబు త్వరలో శిక్షణా తరగతులను నిర్వహించబోతున్నారు.ఎప్పటికప్పుడు కన్నబాబు రాష్ట్ర పార్టీ నాయకుల సూచనలు, ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషి అందరి మన్నలను పొందుతుంది.

# మత్స్యకార పరిహారం 10నుండి 20వేలకు పెంపు పట్ల బోటులో ధన్యవాదాలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 29: -ప్రతీ ఏటా వేట విరామ సమయంలో మత్స్యకారుల అందించే వేట పరిహారాన్ని 10వేల నుంచి 20వేలకు పెంపు పట్ల కాకినాడ నగరానికి చెందిన బోటు యజమానులు, మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఉప్పుటేరులో బోటుపైన తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంగళవారం స్థానిక ఏటిమొగ రోడ్డులో ఉన్న బోటు యజమానుల కార్యాలయం వద్ద నుంచి జగన్నాథపురం వంతెన వరకు ఉప్పుటేరు గుండా బోట్లతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ వేట విరామ సమయంలో మత్స్యకారులకు పదివేల నుంచి 20వేల రూపాయలు ప్రకటించిందన్నారు. ఇప్పటికే చాలామందికి లబ్ధిదారులకు వారి ఖాతాలో నగదు చేరాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో వారిని అప్పటి సీఎం జగన్ మోసం చేశారన్నారు. ఒక్క కాకినాడ నగరంలోనే 390 బోట్లు ఉన్నాయని వారిలో నాలుగు వేల మంది లబ్ధిదారులున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వనమాడిపై బోటు యజమానులు, లబ్ధిదారులు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బోటు యజమానుల సంఘం అధ్యక్షుడు సంగాని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మల్లాడి రాజు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బలసాడి రంగారావు, బోటు యజమానులు నాటి బాబు, పాలెపు ధర్మారావు, లంకాడి రాజు, సంగాని బుజ్జి, చింతా పేర్రాజు, చెక్కా లక్ష్మణ్, లంకే నూకరాజు, పంతాడి రాజు, కొంపెల్ల రాంబాబు టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మూడు పథకాలు సాధించిన నాగబాబు



కాకినాడ, ఏప్రిల్ 29 (నిజం ప్రతినిధి): జాతీయ స్థాయిలో పరుగు పందాల్లో 3 పతకములు సాధించిన అథ్లెట్ యాతం నాగబాబు, పిఠాపురంను సన్మానించిన కాకినాడ జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ సన్మోహన్ సగిలి.యాతం నాగబాబు వయస్సు 58 సంవత్సరాలు, వెటరన్ నేషనల్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఒపెన్ మీట్ లో 3 పతకాములుపంట పండించారు ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపు తెచ్చారు. 21 నుండి 23 వరకు చాముండి విహార స్పోర్ట్స్ స్టేడియం మైసూరు మహానగరం కర్ణాటక రాష్ట్రము నందు జరిగిన (22 రాష్ట్రములు పాల్గొన్నవి) 44 %ష్ట్ర% నేషనల్ వెటరన్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మీట్ 2025 లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుండి రాపర్తి మరియు జల్లూరు గ్రామం నకు చెందిన శ్రీ యాతం నాగబాబు 100 మీటర్స్ (3వ స్థానం) కాంస్య పతకం మరియు 400 మీటర్స్ (3వ స్థానం) కాంస్య పతకం మరియు 800, మీటర్లు (3వ స్థానం) కాంస్య పతకం %ఽ% మరియు మొత్తం 3 విభాగాలు నందు పాల్గొని మొత్తం 3 కాంస్య పతకములు మొత్తం పతకములు 3 సాధించితిరీ ప్రస్తుతం నాగబాబు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా విభాగం నందు సబ్ యూనిట్ అధికారిగా పని చేయుచున్నారుఈ రోజు కాకినాడ జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ సన్మోహన్ సగిలి, యాతం నాగబాబును అభినందించి నారు. నాగబాబు మరిన్ని పతకాములు సాధించి ఆరోగ్యంతో జీవించాలని మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకములు సాధించి రాష్ట్రము నకు మంచి గుర్తింపు తీసుకుని రావాలి అని కలెక్టరు గారు అభిలాషించారు.

# బీసీ కార్పొరేషన్ స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు వేగవంతం చేయాలి...



కాకినాడ, ఏప్రిల్ 29 (నిజం ప్రతినిధి):జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.మంగళవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నూతన ట్రైనీ కలెక్టర్ జే.మనిషాతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఓసి/బీసీ వర్గాలకు సోలార్ రూఫ్ ఏర్పాటు, బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు రుణాలు మంజూరు ప్రక్రియ, ఉపాధి హామీ కూలీలకు బీమా నమోదు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో అర్హులైన వారందరికీ సోలార్ రూఫ్ ఏర్పాటు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద బీసీ/ఓసి వర్గాలలోని అర్హులైన లబ్ధిదారులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు అవగాహన కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలు కలిపించాలన్నారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా రుణాలు మంజూరుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలందరికీ పీఎం సురక్ష, పీఎం జీవన్ జ్యోతి యోవజనల ద్వారా బీమా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. పీఎం సురక్షకి రూ.20, పీఎం జీవన్ జ్యోతికి రూ.436 ప్రీమియం ప్రతి ఉపాధి కూలీచేత కట్టించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను ఉపాధి కూలీలు అందరూ సద్వినియోగం చేసుకునేలా నూరు శాతం ప్రీమియం చెల్లింపు ప్రక్రియ చేపట్టాలని ఏపీడీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడి జీ. శ్రీనివాసరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు స్వశక్తితో రాణించి రాష్ట్రప్రగతిలో కీలకభాగస్వాములు కావాలి...

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

**- బీసీ, ఈబీసీ మహిళల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమంలో ప్రత్తిపాటి**

**- గృహిణులకోసం త్వరలోనే ప్రభుత్వం వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానం తీసుకురానుంది : ప్రత్తిపాటి**







చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్:29ఆడబిడ్డలు ఇంటికే కాకుండా సమాజానికి కూడా వెలుగులు పంచాలంటే, స్వశక్తితో రాణించాలని అప్పుడే రాష్ట్రప్రగతిలో వారు కీలక భాగస్వాములు కాగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్ సహకారంతో యడ్లపాడులో ప్రారంభమైన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. శిక్షణా తరగతులకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ప్రత్తిపాటి, వారి కుటుంబాల స్థితిగతులు తెలుసుకొని జీవన ప్రమాణాలు పెంపునకు పలు సూచనలు చేశారు. టైలరింగ్ తో పాటు, అనుబంధ పనుల్ని నేర్చుకొని, కుట్టుపనిలో బాగా రాణించాలని, మీకు మీరు ఉపాధి పొందడమే గాక, చుట్టూఉండేవారికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లాలని ప్రత్తిపాటి తెలిపారు. పేద కుటుంబాలను వృద్ధిలోకి తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు %ూ%-4 విధానాన్ని తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా ధృఢనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గృహిణులు తమకు ఆసక్తిఉన్న అంశంలో శిక్షణ పొంది, తమలోని ప్రతిభతో కుటుంబాలను బాగుచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఆ దిశగా ఆలోచించే మహిళల కోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం త్వరలోనే వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని తీసుకురానుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, రాఘవరావు, పోపూరి రామారావు, వెంకట రత్తయ్య, కుర్ర రత్తయ్య, తోకల రాజేష్, నక్కా పోతురాజు, అంజేశ్వరరావు, అనితా భాయి, ఎంపీడీవో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు 100 బారికేడ్స్ మెడికవర్ హాస్పిటల్ అందజేత







కాకినాడ, ఏప్రిల్ 29 (నిజం ప్రతినిధి):పోలీస్ శాఖకు 100 స్టాపర్స్ (మొబైల్ ట్రాఫిక్ బ్యారికేడ్స్ ) ను అందజేసిన చేసిన కాకినాడ మెడికవర్ హాస్పిటల్ యజమాన్యం.ఈ రోజు ఉదయం మెడికవర్ హాస్పిటల్, కాకినాడ వారు 100 ట్రాఫిక్ స్టాపర్స్ (బారికేడ్ల)ను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కు అందజేశారు. వీటిని కాకినాడ పోలీస్ శాఖ వారు, ప్రజలు సౌకర్యార్ధం, రోడ్డు ప్రమాదాలను నివారణకు, వాహనాలు యొక్క వేగాన్ని నియంత్రించుట కొరకు, ట్రాఫిక్ రెగ్యులేషన్ కొరకు జిల్లా వ్యాప్తంగా వినియోగిస్తామని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు, స్థానిక పోలీస్ అధికారులు, మెడికవర్ హాస్పిటల్, కాకినాడ సెంటర్ హెడ్ ఎం. శుభాకర్ రావు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన: డి.ఎస్.పి కె నాగేశ్వరరావు





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 29 నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన నరసరావుపేట పట్టణ డిఎస్పి కె నాగేశ్వరరావు. స్థానిక పల్నాడు బస్టాండ్ వద్ద గల బైపాస్ రోడ్డు లోని రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఈరోజు ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని నరసరావుపేట పట్టణ డిఎస్పి కే నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఈ చలివేంద్రం అటు ఇరు పోలిస్టేషనులకు వచ్చు వారికి సమీప బస్టాండ్ ప్రయాణికులకు ఆ ఏరియాలో ఉన్న విద్యార్థులకు వాహనదారులకు ఈ చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ ఎండలకు విపరీతమైన తాపం దాహం తీరే విధంగా ఇది ఎంతో మందికి ఉపయోగపడుతుందని భావించి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరుగడ్డ అంబేద్కర్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు మాల మహానాడు, గ్రామాల ప్రజలు , బాటసారులు, విద్యార్థులు, పాల్గొని హర్షంవ్యక్తం చేయడం జరిగింది.

# ఎస్పీ శబరీష్, చేతుల మీదుగా, ఉత్తమ ఎస్సైగా, ప్రశంసా పత్రం

**- ఎస్సై ఏ.కమలాకర్**



గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్29 (నిజంచెపుతాం) ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, చేతుల మీదుగా, ఉత్తమ ఎస్సైగా, ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందుకున్న పసర ఎస్సై కమలాకర్ ... ఉన్నత అధికారులు, నేర పరిశోధనలో, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, మరియు నేరాలు జరిగినప్పుడు, వాటిని చాకచక్యంగా పరిష్కరించడంలో, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు అందజేయడం జరుగుతుంది, ఎస్సై కమలాకర్ , పసర పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతా, గంజాయి నియంత్రణలో, దొంగతనాల నియంత్రణలో, పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడంలో, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడంలో, ముఖ్యంగా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేయడంలో తరలించే వారిపై కేసులు నమోదు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐగా, నగదు రికార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో నేరాలు అరికట్టడంలో నాకు సహకరించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్ , పసర సీఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తో పాటు స్థానికులు గోవిందరావుపేట మండల ప్రజలు సంబంధిత అధికారులు అభినందనలు తెలియజేశారు.

# భూ భారతి చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు

**- దంతాలపల్లి మండల కేంద్రంలో, ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, (నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి,ఎంపిడిఓ వివేక్ రామ్, ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, పిఏసిఎస్సీ చైర్మెన్ రామ్మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఉల్లాస్ మరియు న్యూ ఇండియా లిటరసీ జిల్లాలో అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**


ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖమరియుపంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, అదేవిధంగా జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోనివయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారుఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు, శిరీష, డిపిఓ దేవరాజ్, చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటిడిఏ తరపున ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు గోశాలలో అవినీతి పరులపై కేసు నమోదు..

**- ఫలించిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ పోరాటం.**



తొర్రూరు ఏప్రిల్ 29(నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణంలో పదహారేళ్ళ క్రితం గోవుల సంరక్షణ,పోషణ నిమిత్తం శ్రీ గోపాల గోవర్ధన గోసంరక్షణ శాల ఏర్పాటు చేశామని,గత పన్నెండు సంవత్సరాల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్,రశీదులు,డబ్బులు, మూలధనాన్ని గోశాల మాజీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, మరొక మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి,మాజీ ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య,మాజీ కోశాధికారి మచ్చ సురేష్ మరియు వారి అనుచరులు అవినీతికి పాల్పడి సుమారు యాభై లక్షల కు పైగా స్వాహా చేశారని దీనిపై గత మూడున్నర ఏళ్ళుగా పోరాటం చేశామని,ఆ పోరాటం ఫలించి వారిపై తొర్రూరు పోలీసు స్టేషన్ లో 318(4),127(2),292,%తీ/ు3(5)దీచీ% ప్రకారం కేసు నమోదు అయింది అని గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు గోశాల లో గోవుల వ్యథ చూడలేక ఎన్నోసార్లు కార్యవర్గం దృష్టికి తీసుకెళితే తనపై భౌతిక ధాడులకు దిగారని, నానారకాల బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశారని, పన్నెండు సంవత్సరాల క్రితం అప్పగించిన డెబ్బై ఐదు ఆవుల సంతతిని ఎప్పటికప్పుడు అమ్ముకొని, పోలీసు వారు స్వాదీన పరుచుకుని గోశాలకు అప్పగించిన 517ఆవులను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని,ఈ విషయాన్ని పలుమార్లు అధికారులను సంప్రదించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అని,ఇంకా విస్తు పోయే నిజం ఏంటంటే తొర్రూరు లోని కంఠాయపాలెం రోడ్డు నందు ఫేక్ గోశాల ను పై గోశాల సభ్యుడొకరు రిజిస్టర్ చేసి దాని పేరు మీద డబ్బులు వసూలు చేసుకొని ఈ గోశాలకు పోలీసు వారు అప్పగించిన 40 ఎద్దులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని తెలిపారు.ఇప్పటికైనా ఎవరైనా గోశాలలను పెట్టి హింధువులను మోసగిస్తూ,గోవులను హింసించే వారిని తప్పనిసరిగా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అసంక్రమిత వ్యాధులపై ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాలరావు...

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రహదారులు మరియు భవనముల శాఖ అతిథి గృహ సమావేశ మందిరంలో , జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆర్ బి ఎస్ కే వైద్యులు, సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు అసంక్రమిక వ్యాధులపై ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి జిల్లా కేంద్రంలో జిల్లా క్యాన్సర్ కేర్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసిందని ఈ క్యాన్సర్ కేర్ సెంటర్ ద్వారా క్యాన్సర్ బాధితులకు కీమోతెరపి రేడియో తెలిపి మొదలగు పరీక్షలు చికిత్సలు ములుగు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అసంక్రముక వ్యాధులైన మధుమేహం గుండె జబ్బులు పక్షవాతాము క్యాన్సర్ మరియు కిడ్నీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు తొందరగా లక్షణాలు చూపించకుండా , 65 శాతం ఇటువంటి అసంక్రమిక వ్యాధుల వలన రణాలుసంభవించుచున్నవి తెలియజేశారు. కావున ఇటువంటి దీర్ఘకాలిక అసంక్రమిక వ్యాధులు ఉన్నవారిని ముందుగానే గుర్తించడం కొరకు రాష్ట్రప్రభుత్వం 01- 05- 2025నుండి 30- 03- 2026 వరకు 4వ విడత, స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క వైద్యాధికారి క్షేత్రస్థాయిలో ఈ స్క్రీనింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు చేయాలని, ప్రజాప్రతినిధులు నాయకులు అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు మరియు పంచాయతీ సెక్రెటరీ లు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశాలు మరియు ఏఎన్ఎం ల ద్వారా ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ చేసి తమ లక్ష్యాలను 100 శాతం సాధించాలని ఆదేశించినారు. అటు తరువాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద సమీక్ష సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలని అలసత్వం వహించిన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలకుడు డాక్టర్ సత్యేంద్రనాథ్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ డెమో సంపత్ ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటరెడ్డి , మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిపిహెచ్ఎన్ శకుంతల అరుణ కుమారి ఎన్ సి డి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్పీ శబరీష్, చేతుల మీదుగా, ఉత్తమ ఎస్సైగా, ప్రశంసా పత్రం..

**- ఎస్సై ఏ.కమలాకర్**

గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్29 (నిజంచెపుతాం) ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, చేతుల మీదుగా, ఉత్తమ ఎస్సైగా, ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందుకున్న పసర ఎస్సై కమలాకర్ ... ఉన్నత అధికారులు, నేర పరిశోధనలో, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, మరియు నేరాలు జరిగినప్పుడు, వాటిని చాకచక్యంగా పరిష్కరించడంలో, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు అందజేయడం జరుగుతుంది, ఎస్సై కమలాకర్ , పసర పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతా, గంజాయి నియంత్రణలో, దొంగతనాల నియంత్రణలో, పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడంలో, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడంలో, ముఖ్యంగా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేయడంలో తరలించే వారిపై కేసులు నమోదు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ శబరిష్




చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐగా, నగదు రికార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో నేరాలు అరికట్టడంలో నాకు సహకరించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్ , పసర సీఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తో పాటు స్థానికులు గోవిందరావుపేట మండల ప్రజలు సంబంధిత అధికారులు అభినందనలు తెలియజేశారు.

# ఏప్రిల్, 30న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి రాక...






**- జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిపాడ్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు.మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు.అక్కడే రేవల్లి, ఎదుల, శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ భవనములకు శంఖుస్థాపన చేయనున్నారు. కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునీకరించిన బి.సి. బాలుర కళాశాఖ వసతి గృహం, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన ఆదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, పి.డి. హౌసింగ్ పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మోసపూరిత ప్రకటనలు చేసే సెలబ్రిటీస్తో జాగ్రత్తగా ఉండండి

**- క్యాట్కో చైర్మన్,శంకర్ లాల్ చౌరసియా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)వినియోగదారుల అభిమానాన్ని ఆసరా చేసుకుని కొంతమంది సెలబ్రిటీసు కాసులకు కక్కుర్తి పడి కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు,వంట నూనెలు, బిస్కెట్లు, చాక్లెట్లు, మద్యం, సిగరెట్లు, గుట్కాలు, షాంపూలు, మందులు, సబ్బులు, వాషింగ్ పౌడర్లు, క్రీములు, పర్ఫ్యూమ్లు, టల్కమ్ పౌడర్స్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, వాహనాలు, బట్టలు బనియన్లు, చెడ్డీలు, పంచలు, లుంగీలు, చీరలు, డ్రస్సులు అంతేకాదు వెండి బంగారు నగలు విక్రయించే దుకాణాల ప్రకటనలు, హాస్పిటల్స్, విద్యా సంస్థల ప్రచారాలు, రియల్ ఎస్టేట్ వెంచర్స్, కార్పొరేట్ బిల్డర్స్ ప్రచారాలు, లాటరీలు మనీ సర్కులేషన్లు, మనీలాండరింగ్, హౌసింగ్ లోన్స్, గోల్డ్ లోన్స్, అంతేకాదు ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్,లాంటి వ్యాపార ప్రకటనలను భారీ పారితోషకం తీసుకుంటూ వాస్తవాలకు దగ్గరగా ఉండే ప్రకటనలు కొన్ని అయితే, అవాస్తవ మోసపూరిత ప్రకటనలు వినియోగదారులకు హానికరమైనటువంటి అనారోగ్య కారకాలను వినియోగదారులకు ఆర్థికంగా మానసికంగా కొన్ని ప్రకటనలు నష్టం చేకూరుస్తున్న ప్రకటనలను ప్రమోట్ చేస్తున్నారు ఈ మధ్యకాలంలో 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం లోపభూయిష్టమైనటువంటి సరుకుల ప్రకటనలు చేసిన లోపభూయిష్టమైనటువంటి సేవల ప్రకటనలు చేసిన భారీ జుర్మానా తో పాటు జైలు శిక్ష కూడా విధించే అధికారము వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా కల్పించడం జరిగింది, గతంలో శీతల పానీయాల ప్రకటనలు చేసిన సెలబ్రిటీస్ కూడా వాటి ప్రకటనలు చేయడం మానుకున్నారు, ఫెయిర్ అండ్ లవ్లీ క్రీమ్ ను కూడా ఫెయిర్ అండ్ గ్లో గా మార్చుకోవడం జరిగింది, అభిమానించే అభిమానుల యోగక్షేమాలు చూడకుండా, తమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్నటువంటి సెలబ్రిటీసు ప్రమోట్ చేసినటువంటి బెట్టింగ్ యాప్ లలో అనేక మంది యువత బెట్టింగులు పెట్టి ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకంగా జరిగాయి, రియల్ స్టేట్ సంస్థలలో కూడా అభిమాన నటుల ద్వారా వచ్చే ప్రకటనలు చూసి లక్షలు వెచించి నష్టపోయిన వినియోగదారులు అనేకమంది ఉన్నారు, ఇటువంటి తరుణంలో వినియోగదారులు తమకు నష్టం చేకూర్చే ప్రకటనలుచేసే సెలబ్రిటీస్ యొక్క "చిత్రాలను బహిష్కరించండి" అని కోరుతున్నారు కొంతమంది వినియోగదారులు మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య (క్యాట్కో) శంకర్ లాల్ చౌరసియా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం.

# మేడేను విజయవంతం చేయండి....

హుజూర్ నగర్ ఏప్రిల్ 29 నిజం చెపుతాం న్యూస్ మేడే విజయవంతం చేయాలి బి ఆర్ టి యు. టిఆర్ఎస్ కెవి అనుబంధ సంఘాలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో. విజయవంతం చేయాలని గౌరవ మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గారు జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి గారు సూచన మేరకు నియోజవర్గ కార్మిక సంఘ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పిలుపు. ప్రతి మండలంలో కార్మికుల దినోత్సవం రోజున మేడే ఉత్సవాలు కార్మికులు కార్మికుల ఘనంగా జరుపుకోవాలని ఈ రోజున టిఆర్ఎస్ కెవి అనుబంధ సంఘం. రైస్ మిల్ ఇండస్ట్రీ డ్రైవర్స్ యూనియన్ గేట్ మీటింగ్ లో నియోజకవర్గ కార్మిక సంఘాల అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ మాట్లాడుతూ నియోజకవర్గం లో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ కెవి మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు. మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని



పత్రికా ముఖంగా తెలియపరుస్తున్నాము ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైదులు సెక్రెటరీ ఎర్రయ్య గౌరవ సలహాదారుడు వెంకన్న కోశాధికారి రెడ్డి అంజి రైస్ మిల్ సీనియర్ డ్రైవర్ ముఖ్యులు కార్మికులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము

కోదాడ, ఏప్రిల్ 29 (నిజం చెపుతాం) అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి వినలేని కృషిచేసి బలోపేతాన్ని చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్ పాల్వా



వెంకటయ్య మాండన్ రేణుక నామ నాగయ్య జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం అయోధ్య ఉపేందర్ రవీందర్ రామకృష్ణ రాములు పోచన్న ప్రసాదు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 29 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును 29-04-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గురవయ్య. పవన్ కుమార్, ప్రదీప్, సురేష్, చంద్రయ్య, మరియు అనసూర్యమ్మ, లక్ష్మీ, పద్మ, కవితామరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం

### - కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత- ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)గాంధీ అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను,రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంత ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ.అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ అన్నగారి కుమార్తె వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారు.కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా





వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.ధరణి పోర్టల్లో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజుజై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ,జాన్ మొహమ్మద్ నసీర్ సంజీవ్ ముదిరాజ్,గౌరి సతీష్ గార్లతోపాటు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు, మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ



### - వాసవి, వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో

నేరేడుచర్ల, ఏప్రిల్ 20/నిజం చెపుతాం న్యూస్:: వాసని, వనితా క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ పద్మ వివాహ వారికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం. చలివేంద్రంలో మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్బ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి. పిఆర్ గరిణె అరుణకుమారి. ఆరోగ్య శిభిరాల ఇంచార్జీ రాచకొండ శ్రీనివాస్, సాపంద్రయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత, ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, జోన్ చైర్మన్ లక్ష్మీనర్సింహా రావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, సభ్యులు పోలిశెట్టి సంధ్య. ఈగ భాగ్యశ్రీ, చెరుకు రాము, వాసు, సుధాకర్, నటరాజ్, గోపాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## దేశ గురువు పేరుతో భారీగా ...దందా...

### - డప్పు చాటింగ్ చేస్తున్న పట్టించుకోని పోలీసు, ఉన్నతాధికారులు
### - అమాయక జనాల దగ్గర వేలు ,లక్షల టోకరా.
### - మూడు పువ్వులు ,...ఆరు కాయల దేశ గురువు ఆదాయం

తుంగతుర్తి ఏప్రిల్ 29 నిజం చెపుతాం తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దేశ గురువును అని చెప్పుకుంటూ అమాయక ప్రజల ఇండ్లలోనికి చేరి మీకు బాగు చేస్తాం అని చెబుతూ వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది దేశ గురువు అని చెప్తూ తెల్ల గుర్రంపై నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ అమాయక ప్రజల దగ్గర వేల డబ్బులు లాగేస్తున్నారు. గ్రామాల్లో తెల్ల గుర్రంపై తిరుగుతూ ముందు కొంతమందిని మచ్చిక చేసుకొని ఆ గ్రామ ప్రజల వివరాలను సేకరించి మరుసటి రోజు సేకరించిన సమాచారాన్ని బట్టి కొన్ని ఇండ్లను టార్గెట్ చేసి మీకు దోషాలు ఉన్నాయి తొలగిస్తామని చెప్తూ ఇంట్లోకి చేరి గవ్వలు వేస్తూ వ్యక్తిని బట్టి 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అడిగి బేరం కుదిరాక తాను తెచ్చుకున్న సామాగ్రితో తనకు వచ్చిన రెండు మూడు మంత్రాలను చదివి నీకు బాగు చేయడం అయిపోయిందని ఇట్టి విషయాన్ని వేరే వారికి చెప్పినట్టు నేను చేసిన అనంత వృధా అవుతుందని, అంతేకాకుండా కీడు కూడా సంభవిస్తుందని చెప్పి చివరగా ఒక యాటపోతును బలి ఇవ్వాలి అని బాధితుడు దగ్గర నుండి యాటపోతును తీసుకొని తాను తెచ్చుకున్న టాటా ఏసీ లో వేసుకొని వెళ్లడం జరుగుతుంది .. తుంగతుర్తి మండల కేంద్రంలోని ఓ వ్యక్తి దగ్గర నుంచి 73000 రూపాయలు మరియు యాటపోతు , మరో 10 మంది దగ్గర 20,000 వేల రూపాయల చొప్పున బాగు చేస్తానని తీసుకున్నట్లు సమాచారం. బాధితులు బయటకు చెప్తే ఏం కీడు అతని ద్వారా జరుగుతుందోనని , భయానికి గురై ఎవరికి చెప్పడం లేదు కానీ ఆ నోట ఈ నోట పడి తుంగతుర్తి మండలం లోని దాదాపు అన్ని గ్రామాల్లో ఈ విధంగా దందా జరుగుతుంది . దేశ గురువు పేరుతో అనంతపురం జిల్లా నుంచి వచ్చి ఇక్కడ కొత్త




తరహాలా దేవుని పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నట్టు సమాచారం .యదేచక గ్రామంలో డప్పు సాటింపు చేసుకుంటూ అమాయక ప్రజల దగ్గర లక్షల వసూలు చేస్తున్న వ్యక్తిని జిల్లా పోలీసు ఉన్నత అధికారులు, అదుపులో తీసుకొని విచారిస్తే భయంతో నిజం చెప్పని బాధితులు మరింతమంది బయటికి వచ్చే ఛాన్స్ ఉందని ప్రజలు వాపోతున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - ఎస్పీ యోగేష్ గౌతమ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)ప్రజావాణి .కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ. తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరంగా పనిచేస్తున్నదన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ. కోరారు.

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 29(నిజం చెపుతాం నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ గ్రామంలో మంగళవారం జొన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంది అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడరు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు వ్యవసాయ అధికారులు,నారాయణఖేడ్ మండల కాంగ్రెస్



నాయకులు, ఆయా గ్రామల పెద్దలు రమేష్ చౌహాన్. పండరి రెడ్డి. వినోద్ పటేల్.రాంరెడ్డి. వెంకట్ రెడ్డి. జైపాల్ యాదవ్.చంద్ర రెడ్డి. సంగారెడ్డి ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి అవగాహన సదస్సు...

### భూమి హక్కుల రికార్డు 2025) కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాదురి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా

నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 29(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మంగళవారం మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారతి' చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాదురి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాంపది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో 'భూధర్'కార్డు తీసుకొస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు నారాయణఖేడ్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నిజామాబాద్: ప్రభుత్వ ఆసుపత్రిలో అభినందన సభ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మే డేను పురస్కరించుకొని కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీనివాస్ హాజరయ్యారు. ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతూ బెస్ట్ వర్కర్స్ గా గుర్తించి జ్ఞాపికలను అందజేశారు.

# మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి ని ఆహ్వానించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 29(నిజం చెపుతాం)శ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఉత్సవ కమిటీ తరఫున ఆహ్వానించారు.మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు సురేష్ కుమార్ షేట్కార్ రాష్ట్ర యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రిని స్వయంగా కలుసుకుని, ఈ నెల 30న రవీంద్రభారతిలో జరుగనున్న మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలకు హాజరుకావాల్సిందిగా శ్రద్ధాభివందనాలతో ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా మహాత్మా బసవేశ్వర గారి విప్లవాత్మక ఆలోచనలు, సమాజానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన సిద్ధాంతాలను భవిష్యత తరాలకు



ప్రేరణగా నిలిపేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది.- ఉత్సవ కమిటీశ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతోత్సవం

## స్మార్ట్ సిటీకి విస్తృత ప్రయత్నం: నూడా ఛైర్మన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):- నిజామాబాద్లో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను నుడా ఛైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్అండ్బ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ప్రవీణ్ పరిశీలించారు. నూతన ట్రాఫిక్ జంక్షన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. అలాగే ఎన్టీఆర్ చౌరస్తా, ఎల్లమ్మగుట్ట చౌరస్తా, ఫులాంగ్, వినాయకనగర్, ఖిలా చౌరస్తా, గోశాల రోడ్, అర్సపల్లి ట్రాఫిక్ జంక్షన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు.

## నగర అభివృద్ధికి రూ.400 కోట్లు: ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):- ఇందూర్లోని గంగస్థాన్ పేస్ 1లో జరుగుతున్న భూగర్భ జలాల పనులను, మురుగు నీటి శుద్ధికరణ కర్మాగారాన్ని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇందూర్ కార్పొరేషన్కు అమృత్-2 కింద ఇందూర్ నగరానికి భూగర్భజలాల అభివృద్ధి, వాటర్ వర్క్స్ పనులకు సుమారు రూ.400 కోట్లు విడుదల అయినట్లు చెప్పారు.


# మేడేను సెలవు దినంగా ప్రకటించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):-అన్ని రంగాల కార్మికులకు మేడే రోజు సెలవు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమీషనర్ శ్రావణి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులందరికీ మేడే పండగ రోజన్నారు. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా మేడే సెలవు రోజుగా ఉంటుదన్నారు.



## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు.. కూల్చేసిన అధికారులు

పాలేరు ఏప్రిల్ 29 నిజం చెపుతాం న్యూస్,, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని మంగళవారం రెవెన్యూ మున్సిపల్ పోలీస్ శాఖల అధికారులు దాడి నిర్వహించి కూల్చివేశారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండ పరిధిలోగల ఇందిరమ్మ కాలనీ సర్వే నెంబర్ 142 లో గల ప్రభుత్వ భూమిలో వీ.సతీష్, మేకల ఉదయ్ కుమార్ లు అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చేశారు.ప్రజలు ఎవరూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేయవద్దని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అన్ని ధ్రువపత్రాలు సరిచూసుకుని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను కొనటం కానీ, అమ్మటం కానీ చేయకూడదన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన



చర్యలు తీసుకుంటామని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసిఎస్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 29 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి...

**- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**
**- సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం**

భద్రాచలం ఏప్రిల్ 29 ( నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు శరవిహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను



సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి రెండు మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మేడే ను ఉత్సవంగా నిర్వహించాలి

**- సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు**
**- కార్మిక అడ్డాల వద్ద మేడే కరపత్రాలను పంపిణీ చేసిన సిఐటియు**

భద్రాచలం 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కార్మికుల పండుగైన మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి లా వద్ద పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నియమిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా



ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము అజయ్ కుమార్ గుమ్మడి నాగరాజు జాకీర్ గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

**- రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని ఈ చట్టం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**

కల్లూరు ఏప్రిల్ 29 (నిజం న్యూస్)-రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మేజర్ గ్రామంలోని డి.యన్. పి ఫంక్షన్ హల్ లో భూభారతి చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ



భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు ఆర్డీవో, ఎమ్మార్వో ఎంపీడీవో, మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల రేషన్ కార్డు కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గం లో త్వరగా అర్హులను గుర్తించి సహకరించిన ఎమ్మెల్యే పాయం**
**- రేషన్ కార్డు లబ్ధిదారుడికి నూతన రేషన్ కార్డును అందజేత**
**- మండల అధ్యక్షులు పీరనాకి నవీన్‌లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రేషన్ కార్డు లబ్ధిదారుడికి నూతన రేషన్ కార్డును అందజేసిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్..ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పది ఏళ్ల నుండి నిరుపేద కుటుంబాలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డు కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దమ్మున్న నాయకుడు అన్నారు.పది సంవత్సరాలు



తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా రేషన్ కార్డు అందజేయని ఘనత ఆనాటి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద మరియు మహిళా ప్రభుత్వం అని మరి ఒకసారి నిరూపించినందుకు ముఖ్యమంత్రి కి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేయడమైనది..ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాంధ్ల సురేష్, మైనార్టీనాయకులు ఎండి రహీంపాషా నాయకులు ,అప్పన నరేష్ పాల్గొన్నారు

## ఎంపీ నిధులనుండి సీసీ రోడ్లకు..రూ.86 లక్షలు మంజూరు



చర్ల ఏప్రిల్ 29 (నిజం న్యూస్ ) మండలానికి ఎంపీ నిధుల నుండి పంచాయతీలకు సిసి రోడ్లకు రూ 86 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఎంపీ బలరాం నాయక్ వెల్లడించారు సీసీ రోడ్డు నిర్మాణం పనులు గొమ్ముగూడెం పంచాయతీలో అంగనవాడి భవనం నుండి నూతనంగా నిర్మించిన పంచాయతీ తెలంగాణ నిర్మించిన పంచాయతీ కార్యాలయం మందాల భాస్కర్ రెడ్డి సందు రోడ్డు. ఆవుల విజయభాస్కర్ రెడ్డి సందు రోడ్డు వరకు సుమారు 200 మీటర్లకు 8 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టారు.

# జర మములను పట్టించుకోండి సారు...

**- ప్రభుత్వం మారింది శాసనసభ సభ్యులు మారారు,**
**- గ్రామాలకు న్యాయం మాత్రం జరగాలి**
**- ముజాహిద్ పురం సు ద్ధ వాగు తండా బస్సు సౌకర్యం కల్పించండి**
**- మంత్రి చొరవ చూపి. మా గ్రామాలను తీర్చిదిద్దాలి.**

పాలేరు ఏప్రిల్ 29 నిజం చెపుతాం న్యూస్,,ముజాహిద్ పురం సు ద్ధ వాగు తండా గ్రామపంచాయతీ,గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న, బస్సు ఎక్కాలనే తమ కలగానే మిగిలిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని రెండు గ్రామాల మధ్య బస్సు సౌకర్యం లేక, గ్రామస్తులు ఎంతో ఇబ్బందులు పాలవుతున్న, పట్టించుకోని అధికారులు, రాజకీయ నాయకులు, ఒకప్పుడు రహదారి తీవ్ర స్థాయిలో గుంతల మాయంగా మారిందని, చినుకు పడితే రాకపోకలకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. అలాంటి గ్రామాన్ని, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, చక్కని దామర్ రోడ్డు వేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు చెప్పుతూ ఈ రెండు గ్రామాలను ఎంతో పకిడిబందిగా తీర్చిదిద్దారుకాలినడక కొనసాగించడానికి కూడా తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని,పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు విన్నవించిన ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడంతో సు ద్ధ వాగు తండా ముజాహిద్ పురం దళితులు సహా స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.చీకటి పడితే నిత్య అవసరాల కోసం కాకరవాయి వచ్చి ఇంటికి వెళ్లాలంటే పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని తమ గోడును వెలిబుచ్చారుఈ రహదారి ద్వారా మాత్రమే సిటీకి మండలానికి ప్రజలు తమ గ్రామంలోని ప్రధాన కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. పైగా, పూర్వం లో వచ్చేది బస్సు, ఇప్పుడు రాక బాయ్ తిరుమలాయపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంగా వినియోగించబడిందని,ఇప్పుడు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు అంటున్నారు.ప్రభుత్వం మారింది. శాసనసభ సభ్యులు మారారు. కానీ గ్రామానికిన్యాయం మాత్రం జరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ముఖ్యమంత్రి, వైయస్ రాజశేఖర్ రెడ్డి, మంత్రి సంబాని చంద్రశేఖర్, చొరవతో తమకు బస్సు సౌకర్యం కలిగేది, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్, ప్రభుత్వం వచ్చింది, రెవెన్యూ సహకార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంజూరు అయ్యేలా చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. ముజాహిద్ పురం సు ద్ధ వాగు తండా ఈ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం వంతంగా తీర్చిదిద్దాలని , విద్యార్థులకు వృద్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా మేలు కలిగేలా చూడాలని ఈ రెండు గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.



## కుసుమ హరనాథ్ బాబా ఆలయ నూతన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఏప్రిల్ 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి ఆలయం కు సమీపంలో ఉన్న కుసుమ హరనాథ్ బాబా ఆలయ నూతన కార్యవర్గం ప్రమాణ ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు.చైర్మన్ గా ఎక్కటి శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా సీత, సుజాత, తంబాల కృష్ణార్జునరావు లు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భీమవరపు వెంకట రెడ్డి, చింతాడి చిట్టిబాబు, చుక్కా సుధాకర్, మామిడి పుల్లారావు,ఎండి జిందా, అబ్బినేని శ్రీనివాస్, రాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం.. సిఐ రాజు వర్మ

చర్ల ఏప్రిల్ 29 (నిజం న్యూస్ ) ఓపేద విద్యార్థి పైచదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా చర్ల సిఐ రాజు వర్మ రూ 5 వేల రూపాయలను ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు దుమ్ముగూడెం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన అపక సతీష్ కు సీనియర్ నేషనల్ అథ్లెటిక్స్ క్రీడలలో పాలచగనడానికి శిక్షణ నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు ఒక పేద విద్యార్థి సీనియర్ నేషనల్ క్రీడాకారుడుగా రాణించడంపై ఆయన హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి. కేశవ్. పాల్గొన్నారు




## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**- మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ రవి యాదవ్ సైన్యం ఆదివారం నాడున వరంగల్ లో ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ 25వ రజోత్సవం సభను విజయవంతంగా జరిగిన సందర్భంగా ముఖ్య నాయకులందరూ కలిసి మారబోయిన రవి యాదవ్ నీ మర్యాదపూర్వంగా శాల్వలతో సత్కరించడం జరిగింది. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు మీ ప్రతిస్పందన,ఆసక్తి,మరియు మద్దతు మాకు మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ విజయాన్ని ఆధారంగా చేసుకొని, బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకుపోతామని నమ్మకం. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ ఎంతో సంతోషంగా బాపుని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడం మా బిఆర్ఎస్ పార్టీకి మాకు ఎంతో గర్వకారణం. ప్రజలకు మంచి చెడు లో మా బిఆర్ఎస్ నాయకులు ఎలాపుడు మీకు అండగా ఉంటారు అని పేరుకొన్నారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్ రాములు, లింగం శ్రీను, శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్ గౌడ్,గడ్డం శ్రీను, వెంకటరెడ్డి,సాయి నందన ముదిరాజ్, రవి కుమార్,విశ్వ చారీ, స్వామీనాథ్, స్వామి ముదిరాజ్, శ్రీను, శ్రీనివాస్ చారీ,జంగయ్య, బాలరాజు, జమ్మయ్య, సురేష్, రమేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, తదితరులుపాలుగొన్నారు.



## శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి..

**- సిఐ నాగరాజుకి స్వాగతం పలికిన సిపిఐఎం బృందం**

భద్రాచలం ఏప్రిల్ 29 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణ లోని శివారు కాలనీలలో రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ నిఘా పెంచాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. మంగళవారం భద్రాచలం పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ను సిపిఐఎం భద్రాచలం పట్టణ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పట్టణ వ్యాప్తంగా శివారి కాలనీలలో రాత్రి సమయాలలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా యువకులు మత్తు పానీయాలకు అలవాటు పడి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతోపాటు నిఘాను కూడా పెంచాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు యువతులకు రక్షణ పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి...

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు మరియు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్. ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫుర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి, ఎల్లమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఆదుకుంటు ఆదర్శంగా నిలుస్తున్న మొకురోజు కృష్ణమాచారి

మాడ్గుల ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొకు రోజు కృష్ణమాచారి మండలంలో ఏ గ్రామంలోనైనా ఎవరికైనా ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వస్తు బీద ప్రజలకు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకుంటూ గ్రామాలలో పురాతన గుడులు, గోపురాలను నిర్మించే వారికి తనకు తోచిన ఆర్థిక సాయం చేస్తు ఆదర్శంగా నిలుస్తున్న కృష్ణమాచారిని అభినందిస్తున్న మండల ప్రజలు.మండలంలో ఆదర్శంగా నిలుస్తూ మాడ్గుల మండలానికి సమీప గ్రామమైన నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామానికి చెందిన కోడి జుట్టు జంగయ్య కూతురు తేజస్విని(15)అకస్మాత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మొకురోజు కృష్ణమాచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వ్యక్తిగతంగా 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,బాధిత కుటుంబ సభ్యుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి


షాద్ నగర్ ఏప్రిల్ 29 (నిజం చెపుతాం )బీరైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మార్కెట్ యాడ్ లో కొందుర్గ్ ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,కొందుర్గ్, ఫరూఖ్ నగర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు బక్కన్న యాదవ్, దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మల్లేష్, కరుణాకర్, భాస్కర్,నవీన్, భరత్, రవినాయక్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, బాలరాజు గౌడ్,సుదర్శన్ గౌడ్, హరినాద్ రెడ్డి,నర్సి%శీ%లు,కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్,కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ,,మహబూబ్ షరిఫ్, రఘునందన్ సుదర్శన్, అనిల్,గ%శీ%గమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత..

**- కేసు నమోదు సీఐ వేణుగోపాల్ రావు...**

మాడ్గుల ఏప్రిల్ 29 (నిజం చెపుతాం):మాడ్గుల పోలీసు సిబ్బంది మంగళవారం ఉదయం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా ఒక ట్రాక్టర్ అనుమానస్పదంగా వాళ్ళకు ఎదురుగా రావడంతో అట్టి ట్రాక్టర్ ను ఆపి పరిశీలించగా ఆ ట్రాక్టర్ యొక్క ట్రాలీ నందు ఇసుక నింపబడి ఉన్నది అట్టి ఇసుక అనుమతుల గురించి డ్రైవర్ ను అడగగా అతను తన వద్ద ఎటువంటి అనుమతులు లేవని ఇసుకను నల్లచెరువు వాగునుంచి దొంగతనంగా తీసుకొస్తున్నామని చెప్పాడు.అట్టి ట్రాక్టర్ నెంబర్ ను పరిశీలించగా టీజీ 07యు 6932 గా ఉన్నది,ట్రాక్టర్ ట్రాలీ కి ఎటువంటి నెంబర్ లేదని చెప్పాడు.అతని వివరాలు అడగగా అతని పేరు వరికుప్పల శివ,నివాసం నల్లచెరువు గ్రామం,మాడ్గుల మండలం అని చెప్పాడు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనముగా రవాణా చేస్తున్న అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు.



# మే1న కార్మికుల దినోత్సవం నిర్వహించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి పులికంటి రమేష్..**



మాద్గుల, ఏప్రిల్ 29(నిజం చెపుతాం):మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని సిపిఎం మాద్గుల మండల కార్యదర్శి పులికంటి రమేష్ పిలుపునిచ్చారు.కార్మికుల హక్కులు రక్షించడానికి గ్రామాలలోని వివిధ సంఘాల సహకారంతో మేడే దినోత్సవం జరుపుకోవాలని ఆయన కార్మికులను కోరారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూభారతి' దోహదం

**- అందకూరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 29(నిజం చెపుతాం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.కుంటాల మండలంలోని అందకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 01నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్‌బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని భూభారతి పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినపుడే గ్రామ లెక్కల్లో మార్పులు ఆన్ లైన్ లో నమోదు కానున్నాయని వివరించారు. ఈ చట్టం అమలుతో వారసత్వ భూము0ల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.అనంతరంసదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు దూరం

**- భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు**

**- తలమడుగు మండలం ఆయుష్ గార్డెన్ లలో నిర్వహించిన జిల్లా కలెక్టర్**



తలమడుగు ఏప్రిల్ 29( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలము లోని ఉండం గ్రామం లో గల ఆయుషా గార్డెన్ లో మంగళవారం భూ భారతి చట్టం మీద అవగాహనా సదస్సులు ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముందుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిసిబి చైర్మన్ భోజారెడ్డి, తహసీల్దార్లు రాజేశ్వరి, రాజ్ మోహన్ లు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా మండల రైతులు భూమి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ కొత్త భూ భారతి చట్టం లో రైతుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన చట్టం అని అందరికీ న్యాయం జరిగేలా చట్టం రూపొందించబడిందని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందనవసరం లేదని రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.నూతన చట్టాన్ని ఏప్రిల్ 14వ తేదీ న అమలులోకి వచ్చిందని, దీని ఫలితంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు.భూ భారతి పోర్టల్ ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా కొత్త చట్టంతో పాటు భూ భారతి పోర్టల్‌ను కూడా ఆవిష్కరించారని, ఈ నెల 17 వ తేదీ నుంచి 30 వ తేది వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి , రైతులు ఈ చట్టం లో ఉన్న అంశాలను తెలుసుకొని, సదస్సులో తెలుసుకున్న విషయాలను గ్రామాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ధరణి' స్థానంలో భూ-భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని,భూ భారతి పోర్టల్ ద్వారానే క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. ఈ చట్టం లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి గతంలో పోర్టల్లో 33 మాడ్యూళ్లు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేశారని, మాడ్యూళ్ల సంఖ్యను 33 నుంచి ఆరు కు కుదించారన్నారు.ఈ నూతన చట్టం ప్రకారం మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుందని, వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు, క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుందని, నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయన్నారు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిసిబి చైర్మన్ భోజరెడ్డి లు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో భూమి హక్కులు భద్రం, భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు రైతు మేలు కోసం ప్రజాపాలన లో చారిత్రక మార్పు వచ్చిందని వెల్లడించారు. ఈ చట్టం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు రికార్డులలో తప్పుల సవరణ, , వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ , వారసత్వంగా వచ్చిన భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూములకు మ్యుటేషన్, సాదా బైనామా క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీలు వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డుల, రికార్డుల నకలు పొందడం ఎలా ఈ అంశాల పై చట్టం రుపుదాల్చిందని, ఈ కొత్త చట్టం పై అందరికీ అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్న దని తెలిపారు అలాగే ప్రతి గ్రామాల్లో గ్రామ రెవెన్యు సదస్సులు త్వరలో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ లు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి కార్యనిర్వాహక సమావేశానికి హాజరైన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 29( నిజం చెపుతాం ప్రతినిధి ): తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్ శ్రీ కృష్ణ అలెవెరు మరియు జాతీయ యువ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఉదయ్ చిబ్ గారు హాజరై కీలక ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిలు రాష్ట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్ గారు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్ గారు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శాంతన్ రావు,జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల,బోథ్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,తలమడుగు మండల అధ్యక్షుడు సాయి కిరణ్,ఇచ్చోడ మండల అధ్యక్షుడు క్రాంతి కిరణ్,నేరడిగొండ మండల అధ్యక్షుడు హీరాసింగ్,తాంసి మండల అధ్యక్షుడు శేఖర్,గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు విష్ణు కాంత్, అదిలాబాద్ టౌన్ ప్రెసిడెంట్ సుగత్ పాల్గొన్నారు

# మైనర్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి

**- ఆదివారం మైనర్ డ్రైవింగ్ లో పట్టుబడిన వారికి మరియు వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్**

**- డా.జి.జానకి షర్మిల, ఎస్పి నిర్మల్**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే ఆదివారం మైనర్ డ్రైవింగ్ ల మీద స్పెషల్ డ్రైవ్ చేసి జిల్లాలో సుమారుగా 100 కేసులు బుక్ చేయటం విదితమే. ఈ రోజు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో 91 మైనర్లకు మరియు 107 మంది తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రాత్రి వేళల్లో హెూటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే గతం లో దాబా లాపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఆదివారం మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవింగ్ చేయటం జరిగింది. తల్లిదండ్రులకు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్ద అని అందుకే ఇప్పుడు రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలు ఇస్తున్నామని మరల ఇలా తప్పు చేస్తే తల్లిదండ్రుల మీద మరియు వాహన యజమానులమీద చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి మైనర్ పిల్లల తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు పి పి టి ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వటం వల్ల వారికి అకస్మాత్తుగా అడ్డు వచ్చిన వాహనాలను తప్పించే విషయంలో సమయ స్ఫూర్తి ఉండదు మరియు అప్పటికప్పుడు ఆలోచించి వాహనాన్ని తప్పించలేరు కనుక ఎదురుగా వచ్చిన వాహనాలను ఢీకొట్టి ఎదుట వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది అని వీడియోల ద్వారా చూపించటం జరిగింది. గతం లో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వటం వల్ల జరిగిన రోడ్ ప్రమాదాల్లో నష్టపోయిన వారి గురించి, వారి కుటుంబం ఎలా నష్టపోయింది అనే విషయాలను కూలంకషంగా వివరించారు. రోడ్ ప్రమాదాల్లో నష్టపోయిన వారి గుడాల ఆధారంగా తీసిన కొన్ని షార్ట్ ఫిలిం లను చూపించరణ్ జరిగింది. వాహనాలు మైనార్లకు ఇవ్వటం ఇస్తే చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవచ్చా వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్.ఐ లు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఆర్.ఎస్ఐ లు, పట్టుబడిన మైనర్లు , వారి తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ధనిక రాష్ట్రంలో మారని పేదల బ్రతుకులు

**- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్**



తలమడుగు ఏప్రిల్ 29( నిజం చెపుతాం ప్రతినిధి ): తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీని బలోపేతం చేద్దామని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం తలమడుగు మండల కేంద్రం లో ప్రభుత్వ హాస్పిటల్ మరియు గ్రంధాలయం ను సందర్శన చేశారు అంతకు ముందు సుంకిడి గ్రామం లో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించారు. వారు మాట్లాడుతూ లక్షల కోట్ల బడ్జెట్ గల ఈ రాష్ట్రంలో ఇంకా రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకుండా రైతుల ఆత్మహత్యకు ప్రభుత్వాలు కారణం అవుతున్నాయి తక్షణమే రైతులను వారి పంటలకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించి వారికి తగిన న్యాయం చేయాలి అని తెలిపారు. అలాగే సోమవారం తాంసీ, తలమడుగు మండలాల్లో పొన్నారి, కోడద్, తలమాడుగు గ్రామాల్లో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర చేరుకున్న సందర్భంగా రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఆనాడు అగ్రకులాలు ఇడ్లీ సాంబారు గో బ్యాక్ అన్నారని ఇపుడు మన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరం రాజకీయంగా తెలంగాణలో రెడ్డి రావులు గో బ్యాక్ అని నినాదంతో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రకులాల రాజ్యాన్ని దింపి పేద వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని సాధించేందుకే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామాలను కట్టింది తెలంగాణ నిర్మించింది దేశాన్ని నిర్మించింది బీసీ ఎస్సీ ఎస్టీలైతే అధికారాన్ని అనుభవిస్తున్నది రెడ్డి వెలుమలు మిగతా అగ్రకులాలని ఆరోపించారు. అందుకే ఇకపై ఓటు చైతన్యం రాజకీయ చైతన్యంతో అధికారాన్ని సాధిద్దాం అందుకు సబ్బండ కులాలన్నీ ఏకం కావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు షాక్ తో మృతి చెందిన ఆసిలి పొచ్చాన్న(38) కుటుంబాన్ని పరామర్శించి వారికి సానుభూతి తెలియజేశారు.సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడాలి. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం బాధిత కుటుంబానికి సాయంతో పాటు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్ , డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్, ఉపాధ్యక్షురాలు సుష్మ, శ్రీవాణి దివ్యవాణి, శ్యామల, నవీన్ రామచందర్ గంగన్న, వేణు కుమార్ మధు విష్ణు ప్రతాప్, అరవింద్ , శివ, అశోక్ శివకుమార్, బీసీ ఎస్టీ ఎస్సీ నాయకులు గంధం రమణ, గడుగు గంగన్న, గంగాధర్ గౌడ్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు. గౌడ్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అమలుతో భూసమస్యల పరిష్కారం

**- కుభీర్ మండల భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 29 నిజం చెపుతాం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం అమలుతో సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన భూభారతి (ఆర్వోఆర్ చట్టం – 2025) ను రూపొందించిందన్నారు. ఈ చట్టం అమలుతో ధరణి చట్టం అమలుకు పూర్వం వినియోగంలో ఉన్న సాధాబైనమా ప్రక్రియ వినియోగంలోకి రానుందని, దీంతో ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి చట్టంతో భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. ఈ భూభారతి చట్టం అమలుతో దాదాపు అన్ని భూ సమస్యలకు తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన చట్టం ప్రకారం ప్రజలు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఖచితంగా నిర్ణిత గడువులోగా ఆ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలు తమ భూ సమస్యల దరఖాస్తు లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సదస్సుకు హాజరైన ప్రజలు, రైతుల భూ సమస్యలు విని, పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో నవనీత్, అధికారులు, ప్రజలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణం లో మత్తు పదార్థాలపై ఆకస్మిక తనిఖీలు: జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 29 (నిజం చెపుతాం)..గంజాయి మరియు డ్రగ్స్ కోసం విశ్వనాథ్ పేట, శాంతి నగర్ ఎక్స్ రోడ్,చైన్ గేట్ సమీపం లొ, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర లో గల పలు పాన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టిన నిర్మల్ పోలీసులు మధ్యానం నిర్మల్ పట్టణం లో గల విశ్వనాథ్ పేట, శాంతి నగర్ ఎక్స్ రోడ్, చైన్ గేట్ సమీపం లొ, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గల పలు పాన్ దుకాణాల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నాలుగు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారంతో విస్తృత తనిఖీలు చేపట్టటం జరిగింది. కొన్ని చోట్ల ఓ బి సి పేపర్స్ దొరికాయి, సాధారణంగా వీటిలో గంజాయి తో చుట్టి కాల్చడానికి వాడుతారు, వీరిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగును. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, మాదక ద్రవ్యాల రవాణా అరికట్టి దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని తెలియజేసారు.ఈ తనిఖీల్లో రాజేష్ మీన ఐపిఎస్ , నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఎస్ఐ రవి, ప్రొబేషనరీ ఎస్ఐ జుబేర్, సుప్రియ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే జాతీయ సంకల్పమని ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి తగిన రీతిలో గట్టి బదులిస్తామని కూడా ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

**కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ..**

ఇదిలా ఉండగా, ఇదే అంశంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ మంగళవారం సాయంత్రం మరో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

# నేడు టెన్త్ తరగతి రిజల్ట్స్

ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది.తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కావడం, నూతన విధానంలో మార్కుల మెమోల జారీపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మార్కుల మెమోలో మార్పులుఈ సంవత్సరం నుంచి పదో తరగతి మార్కుల మెమోల విధానంలో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. గతంలో కేవలం సబ్జెక్టుల వారీగా గ్రేడ్లు, సీజీపీఏ మాత్రమే ఇచ్చేవారు. అయితే, ఇక నుంచి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్ మార్కులను విడివిడిగా చూపించడంతో పాటు, మొత్తం మార్కులు, గ్రేడ్‌లను కూడా మెమోలో పొందుపరచనున్నారు. అలాగే, విద్యార్థి ఉత్తీర్ణత (పాస్/ఫెయిల్) వివరాలను కూడా స్పష్టంగా పేర్కొంటారు.బోధనేతర కార్యక్రమాల్లో (కో–కరిక్యులర్ యాక్టివిటీస్) విద్యార్థుల ప్రతిభకు కూడా గ్రేడ్లు ఇవ్వనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ వంటి నాలుగు విభాగాలకు సంబంధించిన గ్రేడ్లను కూడా మార్కుల మెమోలో ముద్రించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఉగ్రదాడి నేపథ్యంలో మోదీకి రాహుల్ గాంధీ లేఖ

పహల్గామ్ దాడి పరిణామాలపై చర్చించేందుకు వీలైనంత త్వరగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు తమ లేఖలో ప్రధానిని కోరారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ ఐక్యంగా నిలుస్తుందనే బలమైన సందేశాన్ని ప్రపంచానికి అందించాల్సిన అవసరం ఉందని రాహుల్, ఖర్గే తమ లేఖలో నొక్కి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి సభ నివాళులర్పించాలని, .భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై పార్లమెంట్ వేదికగా సమగ్రంగా చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు.మరోవైపు, పహల్గామ్ దాడి జరిగిన వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. అనంతరం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడంతో పాటు, తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ కీలక సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే అప్పట్లోనే తప్పుబట్టారు.ప్రధాని స్వయంగా హాజరై పరిస్థితిని వివరిస్తే బాగుండేదని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మరోసారి పార్లమెంట్ సమావేశాల ఆవశ్యకతను గుర్తుచేస్తూ రాహుల్ గాంధీతో కలిసి ప్రధానికి లేఖ రాశారు. వీరితో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఇదే తరహా డిమాండ్లు చేశారు. టీఎంసీ నేత సుదీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ ఈ దాడి ఘటన భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోందని, దీనిపై ప్రధాని వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ సైతం ప్రధానికి లేఖ రాస్తూ, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉందని చాటేందుకు పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

# పనికిమాలిన దేశాలు చేసే చర్యలకు సమాధానం చెప్పాలి

దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. “పనికిమాలిన దేశాలు చేసే హేయమైన చర్యలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఇది” అని ఆమె వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం ప్రతి ఒక్క భారతీయుడు నడుం బిగించి, ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం ప్రతి పౌరుడూ ఒక సైనికుడిలా నిలబడాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఒక మాజీ సైనికుడి మాటలను గుర్తుచేశారు. “దేశం పిలిస్తే మేము రెక్కలు కట్టుకొని వచ్చి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధం” అని ఒక మాజీ సైనికుడు చెప్పారని ఆమె వెల్లడించారు. ఇలాంటి యోధులకు దేశ ప్రజలందరూ అండగా నిలవాలని, ఉగ్రవాదంపై పోరాటంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ూ

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి

పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయటపెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.దేశ భద్రతకు సంబంధించిన నివేదికలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. “దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ఏ నివేదికనూ మేం బహిర్గతం చేయబోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీంకోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పించినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

# భూ భారతి చట్టం - రైతుల చుట్టం మరియు రెవెన్యూ అవగాహన సదస్సు

**- భూమి హక్కులు భద్రం-భూ సమస్యల సత్వర పరిష్కారం**
**- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు**
**- జిల్లా కలెక్టర్ ఎండి ముజామిల**




నిజం చెపుతాం న్యూస్, సుర్దేపల్లి . ఏప్రిల్ 29 ( తోళ్ళ గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధిరైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం భూమి హక్కులు భద్రం కోసం భూసమస్యల సత్వర పరిష్కారం కోసం భూభారతి చట్టం రైతుల చుట్టమని జిల్లా కలెక్టర్ ఎండి ముజామిల్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం –2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారాన్ని భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని జూన్ 2 నుండి ఆన్లైన్ భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చుని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇక పై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని. చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉ ందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాయల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహనకల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన పరిశీలించుకోవచ్చు అని వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జి నాగేశ్వరరావు, ఎమ్మార్వో వి.వెంకటేశ్వరరావు, అడిషనల్ కలెక్టర్ పి ఎస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజేష్, మేడం ఎం రాజేశ్వరి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, సుర్దేపల్లి గ్రామ ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, మహిళా సోదరీ సోదరీమణులు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉ ండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు.అక్కడి చట్టాలను ఉ ల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది ”యూదు వ్యతిరేకత”ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ ”యూదు వ్యతిరేకత” అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు ”యూదు వ్యతిరేకత”గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు.టఫ్ట్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు ‘టఫ్ట్ డైలీ’ అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.ఇంతకూ ”యూదు వ్యతిరేకత”ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది.